

# గెత్త

ప్రతాప రవిశంకర్

ఆ రోజు మధ్యాహ్నం పోస్టులో ఒక ఉత్తరం వచ్చింది. పోస్ట్‌మేన్ చేతిలోనించి ఆ ఉత్తరాన్ని శారదే అందుకున్నది. ఆ సమయంలో తండ్రి ఇంట్లో లేడు. ఎక్కడికో వెళ్ళాడు. తల్లి వంట గదిలో వున్నది.

గోడ దగ్గర మామిడిచెట్టుకింద నిలుచునే ఆ ఉత్తరాన్ని చదివింది శారద.

'మీ అమ్మాయితోపాటు అన్ని విధాలా మీ సంబంధం మాకు నచ్చింది. త్వరలో ముహూర్తాలకు ఏర్పాటు చేయండి.'

ఇలా వున్నది ఆ ఉత్తరంలో—

చదివిన తర్వాత శారద గుండె చిన్నగా అదిరింది. ఒక్క క్షణం ఆమెకేమీ అర్థం కాలేదు. ఒక రకంగా ఇది శారదకు సంతోష కరమయిన వార్త. అదే వార్త ఆమెకు బాగా విచారాన్ని కూడా కలిగించింది.

ఆశ్చర్యం !

ఓ వైపు వెలుగు—మరోవైపు చీకటి...

శారద—ఇరవైయేళ్ల వయసులో బంగారు రంగులో వున్నది. అందంతో పాటు ఆకర్షణ కూడా కలిగి వుంది. బియ్యే చదువుతోంది. అన్నీ వున్నాయి.

అందుకే ఆమె పెళ్ళికొడుకు పంకజ రావుకు బాగా నచ్చింది. శారద ఒక్కర్తే కావటం వల్ల ఆమె తండ్రి ఇవ్వచూపిన కట్నం కూడా పంకజరావు తండ్రికి బాగా నచ్చింది.

అందుకే గ్రీన్ సిగ్నల్‌తో ఆ ఉత్తరం వచ్చింది.

మరో పరిస్థితుల్లో ఐతే— ఆ నిజం— నిజంగా తనకు తెలియకుండా వున్నట్లయితే శారద ఈ ఉత్తరం చదివి ఇలా దిగులుగా, భయంగా, బాధతో ఇలా ఉత్తరం చేత పట్టుకుని మామిడి చెట్టుకింద శిలలా నిల్చునేది కాదు.

ఒక్క వుదుటన్ని ఇంట్లోకి పరుగు దీసేది...

భవిష్యత్తు గురించి వూహలతో ఏవో లోకాల్లో రంగురంగుల కలల్లో విహరించేది.

కాని దురదృష్టం...

ఆమెకు ఏడుపు వస్తోంది...

తల్లి బయటకు వచ్చి ఆ ఉత్తరం గురించి అడిగినప్పుడు బలవంతాన దుఃఖాన్ని అణగద్రొక్కుతూ చెప్పింది ఎక్కడినించో—

ఒక్కక్షణం ఆమె ముఖం సంతోషంతో వెలిగి ఆ తర్వాత ఆరిపోయింది.

అవును. అందర్లోనూ ఒక్కటే బాధ. ఆ నిముషంలో ఆమె తండ్రి అక్కడే వున్నా అటువంటి ఫీలింగ్‌నే కనబరిచేవాడు.

తల్లి మళ్లీ వంటగదిలోకి వెళ్లిపోయింది.

శారద అక్కడినించి కదల్లేదు. చేతిలో ఉత్తరాన్ని వదల్లేదు. వీస్తున్న గాలికి ఆమె చేతిలో ఉత్తరం అటూ ఇటూ కదులుతోంది—ఆమె మనసులో ఆలోచనల్లాగే...

ఎప్పుడో—

రెండేళ్ల క్రితం ఓవ్యాధి గురించి డాక్టరు దగ్గరకు వెళ్లింది శారద.

అపడు ఆ డాక్టరు శారదను క్షుణ్ణంగా పరీక్షచేసి చెప్పిన విషయం శారద గుండెలమీద కొట్టిన ఇనుపదెబ్బ కాక మరేమిటి?

అంతా శూన్యమనిపించింది

"నిజమా డాక్టర్!" ఎప్పటికో అడిగాడు శారద తండ్రి.

"అవును. పిల్లలు వుట్టే అవకాశమే లేదు. వెరీఅన్‌లక్కీ"

ఆ తర్వాత మరో డాక్టరు.

ఏ డాక్టరు దగ్గరకు వెళ్లినా ఒక్కటే రికార్డు.

గుండె రాయి చేసుకున్నది శారద.

పెళ్లి చేసుకోకుండా వుంటే? పెళ్లి పిల్లల కోసమేనా? ఇలాంటివే ఎన్నో అనుమానాలు...

చెట్టుకు ఆనుకుని నిల్చున్నది శారద...

ఆలోచనలు ఆమెలో గజిబిజిగా కదులుతున్నాయి.

ఇప్పుడేమిటి చెయ్యడం?

తనలో వున్న లోపం ఆ పెళ్ళికొడుక్కి తెలీదు.

తెలిస్తే? తనని చేసుకోటానికి ఒప్పుకుంటాడా? ఒప్పుకోక పోవచ్చు. జీవితంలో తన భార్యకు పిల్లలు పుట్టరనే విషయం తెలిసి ఎవరయినా పెళ్లి చేసుకుంటారా?

తల్లి—తండ్రి ఎప్పుడో తనకు వార్నింగ్ ఇచ్చారు. తను ఎటువంటి పరిస్థితుల్లోనూ తనని చేసుకోబోయే మనిషికి తన లోపం గురించి తెలియజెయ్యకూడదు.

వెయ్యి అబద్ధాలాడి ఓ పెళ్లి చెయ్యాలి.

తర్వాత తన గురించి తెలిస్తే?

అప్పటి కథ అప్పుడే...

ముందు తమ కూతురి పెళ్లి జరగాలి...

ఆలోచిస్తుంటే శారద అంతరంగం గట్టిగానే ఎదురు తిరిగింది.

ఏమయినా ఇది అన్యాయం!

తనక్కాబోయే భర్తను తను మోసం చెయ్యలేదు. తన లోపం ఆయనకు ముందుగానే తెలియజేయాలి.

ఓ నిర్ణయానికి వచ్చింది శారద.


యన్.టి.ఆర్. రాజకీయాల పరిశీలన

నటరత్న: మక్కళ్ తిలకం: రామాయణంలో పిడకల వేట

రచన: నాటి "ఆంధ్రప్రభ శాస్త్రి"




For trade terms, contact

**Cards Crafts Classics**

8 State Bank Street, P B. No-2421, Madras-600 002.
Grams: "GREETCARDS" Phone. 83792

ధర: రు. 3/-

SA/B/01

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై.
దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోష్టుద్వారా వరి బీజం(బుడ్డ)
ఇసోనోఫిలియా ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. ·రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్, టవల్స్
కార్ సీట్ కవర్స్, సోఫా కవర్స్‌కు

దర్శించండి
ఫోన్: 73708

డెకార్స్

V.H.R.కాంప్లెక్స్, బీసెంట్ రోడ్
విజయవాడ-2.

PAPUB

లేడీ టీచర్లు కావలెను

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోగల మా కానె ంట్ బ్రాంచీలయందు పని చేయుటకు S.S.C. నుండి డిగ్రీ అర్హతగలవారు కావలెను. దరఖాస్తు ఫారంకై స్వంత అడ్రసు కలిగిన కవరు పంపవలసినది.

నేతాజీ కాన్వెంట్ ఆఫీస్,

సింగరాయకొండ — 523101.

## మ న వి

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు
తమపేరు, పూర్తి చిరునామా
తెలుగు లిపిలో రాయాలని
మనవి చేస్తున్నాము.

— సంపాదకుడు

## గిల్టీ

తన ఫ్రెండ్ ఇంటికివెళ్తున్నట్టు తల్లితో చెప్పి పోస్టాఫీసుకు వెళ్ళింది ఆమె. అక్కడి నించే పెళ్ళికొడుక్కి తన గురించి వివరిస్తూ ఉత్తరం రాసింది.

ఇంటికి వచ్చేసరికి తండ్రి వచ్చాడు...

ఆ ఉత్తరాన్ని చదివి ఎంతో సంతోషాన్ని కనబరిచాడు.

''నాకు బాధగానే వుంది శారదా... ఒక్క కూతురివి. ఈ కారణంగా నీకు పెళ్ళిచెయ్యకుండా జీవితాంతం ఇలాగే వుండటం మేము చూడగలమా ? పిల్లలు దేవుడిచ్చే వరం. ఆ వరాన్ని దేవుడు నీకు ఇవ్వలేదు— ఐనా ఎలాగైనా నీ పెళ్ళి చెయ్యటం మా బాధ్యత. ఈ విషయంలో నువ్వు ఇంకేమీ మాట్లాడవు కదూ.''

తండ్రి ఇలా అన్న తర్వాత శారద ఏమీ చెప్పలేక పోయింది.

ఆ రోజునే శారద తండ్రి పంకజరావు తండ్రికి ఉత్తరం రాశాడు.

*　　*　　*

శారద పేరుతో ఉత్తరం వచ్చింది. అప్పుడు కూడా ఆమె తండ్రి ఇంట్లో లేడు. తల్లి వంట గదిలో వున్నది.

కవరు విప్పింది శారద.

'డియర్ శారద ... మీ నిజాయితీ నన్ను ఎంతగానో ముగ్ధుడిని చేసింది. మీకు పిల్లలు పుట్టక పోతేనేం ? ఎవర్నయినా పెంచుకుని మన పిల్లలాగే ప్రేమించవచ్చు. ఏమయినా నాకు మీరే కావాలి. పిల్లలు లేకపోయినా మీ వల్ల నా జీవితం సుఖమయం అవుతుందని నమ్ముతున్నాను. మీరే నా లైఫ్ పార్ట్నర్.'

పంకజరావు ఉత్తరం శారదను ఆశ్చర్య పరచింది బాగానే...

అతను ఇలా ఉత్తరం రాస్తాడని ఆమె కొంచెం కూడా వూహించలేదు. అందువల్లనే ఆమె అతనిపట్ల గౌరవాన్ని మరింత పెంచుకుంది.

### వయసుతో పనిలేదు !

సెక్సుకు వయసుతో పని లేదని, వృద్ధాప్యంలో సెక్సు సాధ్యమేకాక, కోరదగినదని పశ్చిమ జర్మనీ గైనకాలజిస్టు ఉల్ఫ్‌గాంగ్ క్రైరక తెలియచేశారు. వృద్ధాప్యంలో సెక్సు లేకపోవడానికి కారణం కోరిక లేకకాదు, ఇద్దరి మధ్య అవగాహన లేకపోవడమేనని ఆయన తెలియజేశారు. వృద్ధాప్యంలో సెక్సు ▮ంతోష ప్ర టన్వ, ఆత్మ స్థైర్యానికి చి హ్న ము ని, యిద్దరూ 60 లేక 70 సంవత్సరములు పైబడిన వారైనా ఫర్వాలేదని ఆయన తెలియచేసారు. అంతేగాక, గుండె జబ్బులున్న వాళ్ళు కూడా లైంగిక క్రియల్లో పాల్గొన వచ్చునని ఆయన తెలియచేశారు.

ఇప్పుడు శారద హృదయం బాగా తేలికయ్యింది

మరో మనిషిని—తన జీవితాన్ని పంచుకునే వ్యక్తిని వంచిస్తున్నాననే భావనలేదు.

కొన్ని రోజులకు — పంకజరావుతో శారద పెళ్ళి జరిగింది...

మొదటి రాత్రి శారద తన భర్తపట్ల కృతజ్ఞతను ఇలా వెల్లడించుకున్నది :

'మీకెలా కృతజ్ఞత తెలియ జేసుకోవాలో తెలీడంలేదు. నా దృష్టిలో మీరు దేవుడు. నాలోవున్న లోపం తెలిసి కూడా నన్ను చేసుకున్నారంటే నిజంగా అది నా అదృష్టం.'

శారద ఈ డైలాగ్స్ చెప్పినప్పుడు పంకజరావు గిల్టీగా ఫీలయ్యాడు. అతని తల వాల్చుకు పోతున్నట్టు అనిపించింది కూడా — తన భార్యకు వున్న నిజాయితీ తనకు లేదని అనుకున్నాడు. కనీసం అప్పుడయినా తన లోపాన్ని ఆమెకు చెప్పకపోవటం అన్యాయమనే అనుకున్నాడు. ఏమయినా— ఇద్దరిలో వున్న లోపమూ ఒక్కటే !

**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna**